***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202
E-mail: cpimap@gmail.com

# 10 వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం: **తేది : ఫిబ్రవరి 23, 2017**
**విజయవాడ**

## అరెస్టుకు ఖండన

తూర్పు గోదావరి జిల్లా తొండంగి మండలంలో దివీస్ కెమికల్ ఫ్యాక్టరీ అక్రమ నిర్మాణాన్ని ఆపాలని కోరిన వారిపై పోలీసులు లాఠీచార్జి చేసి అరెస్టు చేయడాన్ని వామపక్షాలు ఖండిస్తున్నాయి.

కాలుష్య కారకమైన దివీస్ కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతినివ్వద్దని కోరుతూ స్థానిక ప్రజలు, రైతులు గత కొన్ని మాసాలుగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దివీస్ కంపెనీవారు చట్ట విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడంతో దీనికి వ్యతిరేకంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ దివీస్ కంపెనీ ఏకపక్షంగా కోర్టు తీర్పును ధిక్కరించి అక్రమ నిర్మాణాలను చేపట్టింది. కోర్టు తీర్పు ఉన్నందున నిర్మాణాలు ఆపాలని పోరాట కమిటీ నాయకులు, ప్రజలు కోరుతున్న సందర్భంలో పోలీసులు దివీస్ కంపెనీకి కొమ్ము కాస్తూ సుమారు వందమందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో వారిపై లాఠీచార్జి చేశారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు నిర్మాణాలు అడ్డుకున్న వారిపై కేసులు పెట్టడం చట్ట వ్యతిరేకం. అరెస్టు చేసిన వారిని తొండంగి, తోటనందూరు, అన్నవరం, ఉప్పాడ, కిర్లంపూడి, పత్తిపాడు పోలీస్ స్టేషన్‌లకు తరలించి బెదిరిస్తున్నారు. పోలీస్ స్టేషన్‌లలో జరిగిన లాఠీచార్జిలలో సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి డి.శేషబాబ్జీ, నాయకులు బేబి రాణి, కె.శ్రీనివాస్, సింహాచలం, రాజా, దివీస్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు పత్తిపాటి శ్రీను తదితరులు ఉన్నారు. కొందరు గాయాలపాలయ్యారు. పోలీసుల ఈ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అలాగే చట్టవ్యతిరేకంగా దివీస్ కంపెనీ చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| **(పి.మధు)**<br>సిపిఐ(యం) | **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(యం.వెంకటరెడ్డి)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్)లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |